# We Are in The News

## Surya

**Date:** 18, Sep, 2009

**Page**: 04




# అక్టోబర్‌లో టై-ఐఎస్‌బి కనెక్ట్ 2009

హైదరాబాద్: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, ఇన్వెస్టర్లకు మధ్య వారధిలా నిలిచే టై-ఐఎస్‌బి కనెక్ట్ 2009 అక్టోబర్ 22, 23 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగనుంది. క్రైసిస్ విల్ పాస్... విల్ యు అనే థీమ్‌తో దీన్ని రెండు రోజుల పాటు హోటల్ మారియట్‌లో నిర్వహించనున్నారు. కంపెనీ ఆరంభం మొదలుకొని దాన్ని వృద్ధి చేయడం వరకూ వివిధ దశల్లో ఇన్వెస్టర్ల సహాయాన్ని పొందేందుకు ఈ వేదిక వీలు కల్పించనుంది. టై గ్లోబల్ బోర్డు సభ్యులు జె.ఎ చౌదరి గురువారం నాడిక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ ఆలోచనలను వెంచర్ క్యాపిటలిస్ట్‌లతో పంచుకునేందుకు ఇది వేదికగా నిలువనుందని అన్నారు. ఈ సారి సదస్సులో కంపెనీ షోకేస్ అనే సరికొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టినట్లు టై హైదరాబాద్ ఛాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ రమేష్ బాబు తెలిపారు.

ఇప్పుడిప్పుడే వ్యాపారంలో నిలదొక్కుకుంటున్న సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునని సూచించారు. టై ప్రతినిధులు సతీష్, సత్యం, కల్నల్ రవిబాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.